# సీఎంను కలిసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల మార్చి 05(ప్రజా జ్యోతి):చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతిపత్రం సమర్పించారు. నియోజకవం ంలో పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణాలు, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్యా, వైద్య సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై సీఎంతో చర్చించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి హామీ 7లో..



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 6, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



# కేజిఎఫ్ సినిమా తరహాలో కొత్వాల్ గూడలో గుట్టల దోపిడి

- అసైన్డ్ భూములలో క్రిషర్ మిషన్, రెడీమిక్స్ ప్లాంట్లు ఎలా నిర్మిస్తారు
- క్రిషర్ మిషన్, రెడీమిక్స్ ప్లాంట్లు పెట్టాలంటే అనేక అనుమతులు కావాలి
- ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ప్లాంట్ల నిర్మాణం
- ఇంత జరుగుతున్న పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు





రాజేంద్రనగర్, మార్చి 05 (ప్రజా జ్యోతి) కేజిఎఫ్ సినిమా తరహాలో కొత్వాల్ గూడలో గుట్టల దోపిడి జరుగుతుందని టిఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కొత్వాల్ గూడలో ఉన్న క్రిషన్ మిషన్, రెడీమిక్స్ ప్లాంట్లపై బిఆర్ఎస్ పార్టీ నిజనిర్ధారణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం క్రిషర్ మిషన్ ప్లాంట్లను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్,బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కార్తీక్ రెడ్డి, శశాంక్, అభిషేక్, ఎర్రోళ్ల శ్రీనివాస్, అభిలాష్, కిషోర్ గౌడ్ ప్లాంట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వివరాలు5లో..

# సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ సందర్శన

## - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఎల్బీనగర్( ప్రజా జ్యోతి) ప్రతినిధి : బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన నాగోల్ లోని సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ .మూసి పరివాహక ప్రాంత ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యానికి వ్యతిరేకంగా గురువారం నాడు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాగోల్ లో నిర్మించిన దేశంలోనే అతిపెద్ద సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (హ్రూ) మరియు నాగోల్ లో అభివృద్ధి



# ఆర్ఎస్ బదర్స్ నిజామాబాద్‌లో సరికొత్త షోరూమ్‌కు శుభారంభం

4లో.



# కాటేదాన్ లో భారీ అగ్ని ప్రమాదం

వివరాలు6లో..

# సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ సందర్శన

## - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**ఎల్బీనగర్( ప్రజా జ్యోతి) ప్రతినిధి :** బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన నాగోల్ లోని సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ .మూసి పరివాహక ప్రాంత ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యానికి వ్యతిరేకంగా గురువారం నాడు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాగోల్ లో నిర్మించిన దేశంలోనే అతిపెద్ద సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ) మరియు నాగోల్ లో అభివృద్ధి చేసిన మూసిని పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ,మాజీ హోం మంత్రి మహమూద్ అలీ ,మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ,మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ,ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు,మల్కాజిగిరి పార్లమెంట్ భారస ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి,భువనగిరి



పార్లమెంట్ బిఆర్ఎస్ ఇంచార్జి క్యామా మల్లేష్,మాజీ కార్పొరేటర్లు,సీనియర్ భారస నాయకులు,నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాళ్ళు,ఉద్యమకారులు,ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు,మూసి పరివాహక ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# ధరణి కాలనీలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం

- 315 కెవి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన అధికారులు
- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి రవి



**ఉప్పల్ మార్చ్ 5 ప్రజా జ్యోతి** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ డివిజన్ మేడిపల్లి, ధరణి కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు చెక్ పెట్టారు. కాలనీ వాసుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పాత ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త 315కె.వి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హబ్సిగూడ సర్కిల్ ఎస్ ఈ వెంకన్న, కీసర డి ఈ లింగయ్య, ఘట్కేసర్ ఏ డి ఈ విజయ్ కుమార్, నారపల్లి ఏఈ ప్రదీప్ కుమార్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ధరణికాలనీలో ఎదురవుతున్న విద్యుత్ సమస్యలపై తక్షణం స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో కాలనీలో లో-వోల్టేజ్ సమస్యలు తొలగి నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మనిరాం నాయక్, ధరణి కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్ చింతం, జనరల్ సెక్రటరీ, భీమిడి శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ నాయక్, అసోసియేషన్ సభ్యులు సరిత, కృష్ణ రెడ్డి, జయశ్రీ రెడ్డి, శ్రీనివాస్, శ్రవణ్, యాదవ రెడ్డి, తిరుమల్ రెడ్డి, యాదగిరి, కాలనీ వాసులు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కల ఎంతో అద్భుతం

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- దూసకల్ లో జడల లలిత యాదవ
- గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే
- కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్

తదితరులు హాజరు



**నందిగామ, మార్చ్ 05(ప్రజాజ్యోతి):** ప్రతి మనిషి జీవితంలో సొంత ఇంటి కల ఎంతో అద్భుతం అని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలబడుతూ ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఆసరా కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఫరూక్ నగర్ మండలంలోని దూసకల్ గ్రామంలో



గురువారం నిరుపేద కుటుంబానికి చెందిన జడల లలిత యాదవ్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితర స్థానిక నేతలు హాజరైె ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడల లలిత యాదవ్ కుటుంబ సభ్యులకు గృహప్రవేశం చేయించి, ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇల్లు కట్టించి వారి కళ్ళలో ఆనందం చూడాలని, స్వంత ఇంటి కళ నిజం చేయాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణ పథకం చేపట్టిందన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే, సోదరుడు వీర్లపల్లి శంకర్ ఈ పథకం విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతిఒక్కరికి షాద్ నగర్ నియోజక వర్గములో ఎమ్మెల్యే శంకర్‌సహకారంతో ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. నూతన గృహ ప్రవేశం చేసిన జడల లలిత యాదవ్ కుటుంబ సభ్యులకు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## “శ్రీ గాయత్రి స్కూల్” ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 5(ప్రజా జ్యోతి )** 130 – సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్ లో లక్ష్మీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ గాయత్రి స్కూల్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడంలో శ్రీ గాయత్రి స్కూల్ అత్యున్నతంగా పనిచేస్తుందని విశ్వసిస్తున్నానని అన్నారు. పిల్లల భవిష్యత్తు రూపకల్పనలో పాఠశాల యాజమాన్యం, టీచర్లతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నరేందర్ కృష్ణ, నవీన్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ,అడపా శేషు కుంటి మల్లేష్, దుబాయ్ శ్రీను, సురేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు

### - బి ఎల్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ విద్యార్థులకు చేయూత



**ఉప్పల్ మార్చ్ 5 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి వైద్య విద్యకు అయ్యే ఫీజును ఐటీ పరిశ్రమ శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిర్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా చెక్కుల రూపంలో అందజేశారు. 8 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు అందజేయడం జరిగింది. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు చెక్కులు అందజేయడం నిజంగా అభినందనీయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భైరి నవీన్ గౌడ్ చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు

### రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్



**ఉప్పల్ మార్చ్ 5 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థి వేమ్ నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫిక్ టిపిసిసి ప్రతినిధి మహమ్మద్ తోఫీక్ శంషాబాద్ నోవ హోటల్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వేమ్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీని బలపేతం చేయాలని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పథకాలు ప్రజల వద్దకు చేరేవరకు కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నయీమ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సలేశ్వరం యాత్ర ఏప్రిల్ 1 న ప్రారంభం

## బిజెపి నాయకులు ప్రశాంత్ ను అభినందించిన పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్



**ఉప్పల్ మార్చ్ 5 ప్రజా జ్యోతి** శ్రీశైలం మహా శివుని సన్నిధిలో శ్రీ సలేశ్వరం యాత్ర లో పాల్గొన్న వేలాది భక్తులకు ప్రతి ఏటా ఉచితంగా 11 సంవత్సరాల నుండి అన్నదానం నిర్వహిస్తున్న బిజెపి సీనియర్ నాయకులు ప్రశాంత్ ను అభినందించిన పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ శ్రీ నందిని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్. తెలంగాణ అమర్నాథ్ యాత్రగా భక్తులు పిలుస్తూ ఉంటారు సలేశ్వరం యాత్రను. 2026 ఏప్రిల్ 1 నుండి ఈ యాత్ర మొదలు కాబోతున్న సందర్భంగా ఈ సమావేశం.. కమిటీ మెంబర్స్. సన్మానం ఏర్పాటు చేశారు

# అన్నదమ్ముల మధ్య గొడవ తమ్ముడిని హత్య చేసిన ముగ్గురికి 10 ఏళ్ల జైలు

**శేరిలింగంపల్లి,మార్చ్ 05 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2016లో జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లి కోర్టు తీర్పు వెలువరించిందని సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహేంద్ర ప్రసాద్ మిశ్రా (29), ధర్మేంద్ర ప్రసాద్ మిశ్రా (45), బీరేంద్ర ప్రసాద్ మిశ్రా (37) అన్నదమ్ములు మాదాపూర్ పరిధిలోని సిద్ధిక్‌నగర్‌లో అద్దె గదిలో నివాసం ఉండేవారు. 18 నవంబర్ 2016న వీరి మధ్య జరిగిన గొడవలో దేవేంద్ర ప్రసాద్ మిశ్రాపై ముగ్గురు నిందితులు కత్తి మరియు కిటికీ గాజు పలకతో దాడి చేశారు. ఈ దాడిలో దేవేంద్ర ప్రసాద్ మిశ్రా గొంతు వద్ద తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 701/2016గా కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయస్థానం వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది. అనంతరం పోలీసులు పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారణ పూర్తి చేసిన రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లి కోర్టు ఎ× అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి శ్రీమతి. సి. పావని నిందితులు ముగ్గురినీ దోషులుగా తేల్చి, ఒక్కొక్కరికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని డీసీపీ తెలిపారు.

# రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు రెండు సీట్లు కేటాయించాలి:

## - బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి,మార్చ్ 05 (ప్రజాజ్యోతి):** రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు కనీసం రెండు సీట్లు కేటాయించాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచంద్ర యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ నుండి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలను బీసీలకే కేటాయించాలని అన్నారు. దేశంలో 56% ఉన్న బీసీలకు చట్టసభల్లో కనీసం 15% సీట్లు దక్కడం లేదని అన్నారు. బీసీలకు నాయకత్వం కల్పించాలని సోనియాగాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే తో సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. రాజ్యసభలో బీసీలకు సీట్లు కేటాయించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఏఐసిసి ప్రకటించబోతున్న రాజ్యసభ అభ్యర్థుల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో ఇద్దరు సమర్థవంతమైన బీసీ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపిక చేసి సామాజిక న్యాయం చేయాలని అన్నారు. బీసీలకు రెండు రాజ్యసభ స్థానాలు కేటాయించి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తన సామాజిక వైఖరిని ఘనీయంగా ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

# ఆర్ఎస్ బదర్స్ నిజామాబాద్‌లో సరికొత్త షోరూమ్‌కు శుభారంభం





మార్చి 5 నాడు నిజామాబాద్‌లో సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించడం ద్వారా ఆర్. ఎస్. బ్రదర్స్ మరో మైలురాయిని సగర్వంగా చేరుకుంది. సౌత్ ఇండియాలో ఆర్. ఎస్. బ్రదర్స్ బ్రాండ్ తన పేరు ప్రఖ్యాతల్ని విస్తరించి, కుటుంబ షాపింగ్ అవసరాలను తీర్చే విశ్వసనీయ సంస్థగా, ఏకైక గమ్యంగా, నిజామాబాద్ నడిబొడ్డున– ఓల్డ్ గవర్నమెంట్ హాస్పిటల్ ఎదుట, ఆర్. పి. రోడ్ లో విజయకేతనం ఎగురవేస్తోంది. దార్శనికులైన శ్రీ పి. వెంకటేశ్వర్లు, శ్రీ ఎస్. రాజమౌళి, శ్రీ టి. ప్రసాదరావు, మరియు దిగంగత పి. సత్యనారాయణ గార్లు నెలకొల్పిన ఆర్. ఎస్. బ్రదర్స్– సంప్రదాయాన్ని, ఆధునిక జీవనశైలిని మేళవించిన ఒక సుప్రసిద్ధ బ్రాండ్‌గా రూపు సంతరించుకొని– వైవిధ్యంలో, నాణ్యతలో, విశ్వసనీయతలో, అందుబాటు ధరలో కుటుంబంలోని అన్నితరాల వారినీ ఆకర్షిస్తూ, అలరిస్తోంది. మార్చి 5 నాడు నిజామాబాద్‌లో జరిగిన ప్రారంభోత్సవానికి స్థానిక వినియోగదారులు పెద్ద సంఖ్యలో విచ్చేయడం విశేషం. నూతనత్వాన్ని ఆశించే ప్రతీ ఒక్కరికీ నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికారు. శ్రీమతి కె. ఉమారాణి ముదిరాజ్ గారు, మేయర్, నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన షోరూమ్‌ను ప్రారంభించారు. ప్రఖ్యాత నటి నిధి అగర్వాల్ ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి, కొత్త కాంతులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "నిజామాబాద్ లోని ఆర్. ఎస్. కుటుంబంలో మమేకం కావడం ఆనందంగా ఉంది. ఇక్కడ ఉన్న కలెక్షన్లు అద్భుతంగా ఉన్నాయి. వివాహాది శుభకార్యాలు మొదలుకుని, పర్వదినాల వరకు ప్రతీ వేడుకకూ అచ్చంగా సరిపోయే వెరైటీలు ఆర్. ఎస్. బ్రదర్స్ వారి నిజామాబాద్ షోరూమ్‌లో మీకోసం సిద్ధంగా ఉన్నాయి" అన్నారు. ఆర్. ఎస్. బి. రిటైల్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్లు నిజామాబాద్‌లో ఈ సరికొత్త షోరూమ్ శుభారంభ కార్యక్రమాన్ని కనులవిందుగా నిర్వహించడం తమకు గర్వకారణం అన్నారు. వివిధ తరాలకు, వయసులకు, వర్గాలకు చెందిన కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా అనేక రకాల వెరైటీలను అందించడం తమకు అనందంగా ఉందని వారన్నారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ ఒ హోల్ టైం–డైరెక్టర్ శ్రీ పొట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ– " ప్రతీ సరికొత్త షోరూమ్‌తో పాటు పర్వదినాలకు, వివాహ వేడుకలకు కొత్త వెరైటీలను కస్టమర్ల హృదయాలకు చేరువగా తీసుకురావడం మాకు గర్వకారణం" అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సీర్ల రాజమౌళి ప్రసంగిస్తూ– "దేశవ్యాప్తంగా ఉన్న ఫ్యాషన్లను సేకరించి మా నిజామాబాద్ కస్టమర్లకు అందిస్తున్నాం" అన్నారు. హోల్–టైం డైరెక్టర్ శ్రీ తిరువీధుల ప్రసాదరావు – "నిజామాబాద్‌లో లభించిన అపూర్వ ఆదరణ మా ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. మా నాణ్యతా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి చేర్చేందుకు నిరంతర కృషి కొనసాగుతుంది. ఒకేచోట అన్ని వెరైటీలను




అందిస్తామన్న మా వాగ్దానాలు నిలబెట్టుకునే దిశగా ఆర్. ఎస్. బ్రదర్స్ ప్రయాణం కొనసాగుతుంది" అన్నారు. నిజామాబాద్ షోరూమ్ మహిళలు, పురుషులు మరియు పిల్లల వస్త్రాలకు సంబంధించి అతితక్కువ ధరలకే విభిన్నమైన, విస్తృతమైన కలెక్షన్లను ప్రదర్శిస్తోంది. ఈ షోరూమ్ ప్రముఖ ఫ్యాషన్ వస్త్రాలతో పాటు, ఒక సమగ్రమైన లైఫ్‌స్టైల్ విభాగాన్ని కూడా పరిచయం చేస్తోంది. ఇందులో బెడ్‌రూమ్ మరియు లివింగ్‌రూమ్ అవసరాలకు తగ్గట్టుగా అద్భుతమైన హోమ్ ఫర్నిషింగ్స్ మరియు స్టైలిష్ విండో ట్రీట్‌మెంట్స్ అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు, వినియోగదారులు ఇక్కడ విశాలమైన హోమ్‌నీడ్స్ విభాగాన్ని కూడా చూడవచ్చు. ఇందులో హై–ఎండ్ కుక్‌వేర్ మరియు గృహోపకరణాల నుండి స్టేషనరీ, టాయ్స్ ఒ స్పోర్ట్స్ మరియు లగేజీ వరకు అన్నీ లభిస్తాయి. ఇది కుటుంబానికి అవసరమైన ప్రతి వస్తువు ఒకేచోట దొరికే ఒక పరిపూర్ణమైన గమ్యస్థానం. కంచిపట్టుచీరలు మొదలుకుని, డిజైనర్ లెహంగాలు, విలాసవంతమైన వెస్ట్రన్ వెరైటీలు , పిల్లలను, మహిళలను, పురుషులను ప్రత్యేకంగా అలరించే అన్నిరకాల వైవిధ్యభరిత వస్త్రాలు నిజామాబాద్‌లో శుభారంభం చేసుకున్న ఆర్. ఎస్. బ్రదర్స్ షోరూమ్‌లో ఉన్నాయి. ముఖ్యంగా పవిత్ర రంజాన్ పర్వదినాన్ని, వివాహ శుభకార్యాలను పురస్కరించుకుని అన్ని రకాల కలెక్షన్లు ఈ సరికొత్త షోరూమ్‌లో నిజామాబాద్ వాసుల కోసం ప్రత్యేకంగా కొలువుదీరి ఉన్నాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్. ఎస్. బ్రదర్స్ నిర్వాహకులు నిజామాబాద్‌లోని అన్ని వర్గాల కస్టమర్లను సాదరంగా ఆహ్వానిస్తున్నారు.

# ఉన్నతి శిక్ష ఫౌండేషన్ అధ్వర్యంలో ట్రై సైకిల్స్ పంపిణి

## - దివ్యాంగులకు చేదోడు వాదోడుగా అండగా ఉంటాం
## - ఉన్నతిశిక్షపౌండేషన్ చైర్మన్ ఎర్రసుధాకర్ రెడ్డి

**తలకొండపల్లి మార్చ్05 (ప్రజాజ్యోతి):** ఉన్నతి ఒశిక్ష ఫౌండేషన్ ద్వారా దివ్యాంగులకు అండగా ఉంటామని పౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో ఉన్నతిఒశిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి దంపతులు దివ్యాంగులుకు చేయూతను ఇవ్వాలనే ఉదేశ్యయంతో ట్రైసైకిళ్ళు గురువారం పంపిణీ చేయడం జరిగింది. ప్రతీ సంవత్సరం మార్చ్ 5న తన మనుమరాలు ఎర్ర ఇశానా పుట్టినరోజు సందర్భంగా ఫౌండేషన్ నుండి పేదలకు,దివ్యాంగులకు సేవలు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతామని పౌండేషన్ చైర్మన్ తెలిపారు .మండలంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన మెరేమోని రాములమ్మ,చీపునుంతల గ్రామానికి చెందిన గోస్కె గీత,తలకొండపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల విష్ణు మొదలగు వారికి ట్రై సైకిల్స్ ఉన్నతిఒశిక్ష పౌండేషన్ అధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..అంగవైకల్యం అనేది దేహానికి మాత్రమేనని ఆత్మస్థైర్యానికి కాదని మేధస్సుతో అలోచించి అంగవైకల్యాన్ని ఛేదించాలని



పౌండేషన్ చైర్మన్ అన్నారు. ఉన్నతిఒశిక్ష ఫౌండేషన్ నుండి ఎల్లప్పుడూ చేయూతగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలో ఫౌండేషన్ కార్యదర్శి బండి రఘుపతి,పౌండేషన్ సభ్యులు శ్రీరామ్,వస్పుల రమేష్,తుమ్మల యాదగిరి,గోస్కె శ్రీశైలం,గొరిగే పార్వతలు,మూడవత్ శివ,మూడవత్ రాయుడు,లక్ష్మయ్య, తదితరులున్నారు.

# బాధిత కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

**తలకొండపల్లి మార్చ్05 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రనికి చెందిన కటికెల పెంటయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. గ్రామ నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారికి తక్షణ సహాయంగా రూ. 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్,వార్డు సభ్యులు కుమార్,మల్లీశ్వరి జంగయ్య,వెంకటయ్య నాయకులు యాదయ్య,రవి,కృష్ణ,దశరథ్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు..



# రైతులు,తమ ఉత్పత్తులను అమ్మడానికి ఏర్పాటు చేసిన అంగడి బజారు(సంత)ను అందరు వినియోగించుకోవాలి

- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
- బూర్గుల గ్రామంలో అంగడి బజారు(సంత) ప్రారభోత్సవం
- ప్రారభోత్సవంలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**నందిగామ, మార్చ్ 05(ప్రజాజ్యోతి):** రైతులు,తమ ఉత్పత్తులను వారంలో ఒకరోజు ఒకేచోట అమ్మడానికి ఏర్పాటుచేసిన అంగడి (సంతను) వినియోగదారులు ఉపయోగించుకొవాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో ఏర్పాటు చేసిన అంగడి బజారు (సంత) ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన తాజా వ్యవసాయ ఉత్పత్తులు దొరికే ప్రదేశం అంగడని ఇటువంటి అంగడి (సంతను)లో అనేక రకాల వ్యవసాయ ఉత్పత్తులు వినియోగదారులకు అందుబాటులోకి తేవడానికి గ్రామ పెద్దలు మరియు పాలకవర్గం ఆలోచన మేరకు ఏర్పాటుచేసిన ఈ అంగడి బజారును(సంతను) వినియోగించుకొని గ్రామ మరియు రైతన్నల అభివృద్ధిలో పరిసర గ్రామాల ప్రజలు భాగస్వామ్యం అవ్వాలని కోరుకున్నారు. అదేవిధంగా నూతనంగా ఎన్నుకోబడినకు పాలకవర్గానికి శాలువుతో సత్కరించి సన్మానించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బూర్గుల గ్రామ సర్పంచ్ సి. రాజగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ శివలీల రాజేందర్, మరియు పాలక మండలి, మాజీ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్, కసిరెడ్డి గూడ సర్పంచ్ లింగం గౌడ్, కుందేళకుంట సర్పంచ్ లక్ష్మి లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ డ్యాగ శంకర్, నేరెళ్ల చెరువు సర్పంచ్ భూపాల్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్, సి పోచయ్య, సి ప్రభాకర్, సి ఎల్లయ్య, లోకేష్ నాయక్, రమేష్ గ్రామ ప్రజలు పలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల తరపున పోరాడాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ప్రజలకు వివరించాలి**

**- బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి**

**చిన్నగోల్కొండలో కాంగ్రెస్ పార్టీ నుండి కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన యువకులు**



**రాజేంద్రనగర్, మార్చి 05 (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల తరపున పోరాడాలని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ చిన్న గోల్కొండలో కాంగ్రెస్ పార్టీ నుండి చిన్న గోల్కొండ మాజీ ఎంపిటీసి రామగళ్ల జంగయ్య, అతని అనుచరులు యువకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాచమల్ల జయసింహ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి సమక్షంలో గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కార్తీక్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తానని చెప్పి, ఇప్పటికీ నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ చేయలేదన్నారు. హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే ప్రతిపక్ష పార్టీల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెడుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రజల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాడాలన్నారు. ప్రజలందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాల్లో అందరూ గమనిస్తున్నారని సరియైన సమయంలో సరైన సమాధానం చెబుతారు అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారురామగళ్ళ జంగయ్య, సారా బాలరాజు గౌడ్, చరణ్ తేజ, ఉస్మాన్, ప్రభాకర్, నరేష్, మహమ్మద్, శేఖర్, సురేష్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ సభ్యులు కొలన్ ప్రదీప్ రెడ్డి, రాచమల్ల జయసింహ, మంచర్ల శ్రీనివాస్, కొనమొల శ్రీనివాస్, మొహన్ రావు, బుచ్చిరెడ్డి, రాజేందర్, గౌస్ పాషా, పవిత్ర సాగర్, రమేష్ రాథోడ్, వెంకట్ రెడ్డి, గుంట చరణ్, కుమ్మరి అర్జున్, కుమ్మరి గిరి, హనుమంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

- రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ
- దేవుని ఎర్రవల్లి లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



**చేవెళ్ల మార్చి 05 (ప్రజా జ్యోతి):** అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డు దేవుని ఎర్రవల్లిలో హరిజన్ జంగయ్యకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లతో అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలను అందిస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకొస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు ఉపాధ్యక్షుడు హరిజన్ శివ్వయ్య, ఏదిరే చెంద్రయ్య, బక్కయ్య, పత్తి కిష్టయ్య, జావీద్, ఏదిరే యాదయ్య, కరికే మల్లేశం, చింపుల మల్లారెడ్డి, చాకలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# త్రిపుల్ రైడింగ్‌తో విద్యార్థికి ప్రమాదం

-'అరైవ్ అలైవ్'పై పోలీసుల అవగాహన



**చేవెళ్ల, మార్చి 05(ప్రజా జ్యోతి):** ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇంటర్మీడియట్ పరీక్ష రాయడానికి వెళ్తున్న ఓ విద్యార్థి ద్విచక్ర వాహనంపై త్రిపుల్ రైడింగ్ కారణంగా ప్రమాదానికి గురయ్యాడు. సమాచారం అందుకున్న ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌కు చెందిన ఏసీపీ బి. కిషన్, చేవెళ్ల సీఐ భూపాల్ ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన విద్యార్థిని పరామర్శించారు. అనంతరం సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడి గాయపడిన విద్యార్థికి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష రాసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ ప్రమాదానికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం (త్రిపుల్ రైడింగ్) అని పోలీసులు తెలిపారు. ఇటువంటి ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు

# 1962 సంచార పశు వైద్య సేవల పరిశీలన



**చేవెళ్ల మార్చి 05(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జీవీకే ఈఎమ్ఆర్ఐ ద్వారా అమలు చేస్తున్న 1962 సంచార పశు వైద్యశాల టోల్ ఫ్రీ సేవలు మూగజీవాలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాయని జిల్లా మేనేజర్ షేక్ జాన్ షాహిద్ తెలిపారు. జిల్లాలోని చేవెళ్లలో పనిచేస్తున్న 1962 సంచార పశు వైద్యశాల వాహన సేవలను రాష్ట్ర ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. భగీష్ మిశ్రా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అంబులెన్సులోని పనిముట్లు, మందులు, రికార్డులను తనిఖీ చేశారు. ప్రజల నుంచి సమాచారం అందిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని మూగజీవాలకు తగిన చికిత్స అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సేవలను సమర్థంగా నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఎంతో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్లలో సేవలందిస్తున్న 1962 సంచార పశు వైద్యశాల సిబ్బంది పారావెట్ రాజు, పైలట్ నర్సింలు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్, రంగారెడ్డి జిల్లా మేనేజర్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంతాపం తెలిపిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్



కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ తల్లిగారు గుర్క మంగమ్మ గారు 03.03.2026 నాడు పరమపదించిన సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎం బి కృష్ణ యాదవ్ గారి ఆధ్వర్యంలో తోటి టి.జి.వో అధికారులతో మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ గారి నివాసం కడ్తాల్ లో దర్శించి వారికి సానుభూతి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి తనయుడు శ్రీ.నాగం శశిధర్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు స్టేట్ ప్రెసిడెంట్ వెంకటనర్సయ్యా యాదవ్, వైస్ ఛైర్మన్ బి. రాములు యాదవ్, చైర్మన్ శంతన్న యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బాలగౌడ్, ఆర్. రవి, కౌన్సిలర్ అర్జునయ్య, టి.జి.వో హైదరాబాద్ బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ క్రొత్త విద్యాసాగర్, పి. పిరయ్య యాదవ్, డి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## చేవెళ్ల ఆర్డీఓను కలిసిన బిజెపి నేతలు



**చేవెళ్ల మార్చి 05(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నూతన ఆర్డీవో గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పార్థసింహారెడ్డిని పదవ వార్డు కౌన్సిలర్ దయాకర్, జిల్లా యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి, బీజేపీ చెవెళ్ల మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు కలిసి శాలువాతో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

## నరసింహ జనరిక్ మెడిసిన్ స్టోర్ ఘన ప్రారంభం

**- మెడికల్ స్టోర్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం, ముద్దం నరసింహ యాదవ్**





**బోయిన్ పల్లి, మార్చి 5.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి ఆర్. ఆర్. నగర్ రోడ్ నెంబర్ 11లో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ నరసింహ జనరిక్ మెడిసిన్ స్టోర్ ను గురువారం ఘనంగా ప్రారంభించారు. షాపు యజమాని ఉరగొండ శైలజ , మణిదీప్, వైష్ణవి ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై స్టోర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రత్యేక అతిథిగా పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ప్రజలకు తక్కువ ధరల్లో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండే విధంగా జనరిక్ మెడిసిన్ స్టోర్లు ఏర్పాటు కావడం అభినందనీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్వంత్ రెడ్డి, హరినాథ్, రాంబాబు సార్, రామకృష్ణ వెంకట్, విజయకుమార్, బాలాజ్, నగేష్, శ్యామ్ తదితరులు మరియు డివిజన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కేజిఎఫ్ సినిమా తరహాలో
# కొత్వాల్ గూడలో గుట్టల దోపిడి

- అసైన్డ్ భూములలో క్రిషర్ మిషన్ , రెడీమిక్స్ ప్లాంట్లు ఎలా నిర్మిస్తారు
- క్రిషర్ మిషన్, రెడీమిక్స్ ప్లాంట్లు పెట్టాలంటే అనేక అనుమతులు కావాలి
- ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ప్లాంట్ల నిర్మాణం
- ఇంత జరుగుతున్న పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు
- ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం
- బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- శంషాబాద్ కొత్వాల్ గూడలో ఉన్న క్రిషన్ మిషన్, రెడీమిక్స్ ప్లాంట్లపై బిఆర్ఎస్ పార్టీ నిజనిర్ధారణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన
- క్రిషర్ మిషన్ ప్లాంట్లను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కార్తీక్ రెడ్డి







**రాజేంద్రనగర్, మార్చి 05 (ప్రజా జ్యోతి)** కేజిఎఫ్ సినిమా తరహాలో కొత్వాల్ గూడలో గుట్టల దోపిడి జరుగుతుందని టిఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కొత్వాల్ గూడలో ఉన్న క్రిషన్ మిషన్, రెడీమిక్స్ ప్లాంట్లపై బిఆర్ఎస్ పార్టీ నిజనిర్ధారణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం క్రిషర్ మిషన్ ప్లాంట్లను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్,బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కార్తీక్ రెడ్డి, శశాంక్, అభిషేక్, ఎర్రోళ్ల శ్రీనివాస్, అభిలాష్, కిషోర్ గౌడ్ ప్లాంట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ ఆదేశాల మేరకు కోత్వాల్ గూడ లోని సర్వేనెంబర్ 66, 67, 68,69 లో ఉన్న భూములలో ఉన్న క్రషర్ మిషన్లను పరిశీలించడం జరిగిందన్నారు. ఇదంతా చూస్తుంటే కేజీఎఫ్ సినిమా తరహాలో ఎక్కడపడితే అక్కడ దోపిడీదారులు గుట్టలను ముక్కలుగా చేసి సొమ్ము చేసుకున్నారో అదే రీతిలో సినిమాలు చూసిన విధంగానే ఈరోజు కొత్వాల్ గూడలో చూడడం జరిగిందన్నారు. గద్దర్ లెక్క గుట్టలను ముక్కలు చేసి ఎలా సొమ్ము చేసుకున్నారో ఇక్కడ చూస్తే అర్థమవుతుంది అన్నారు. రాష్ట్రంలో క్రషర్ ప్లాంట్ పెట్టాలన్న, రెడీమిక్స్ ప్లాంట్ పెట్టాలన్న అనేక నియమ నిబంధనలు ఉన్నాయన్నారు. అవేమీ పట్టవని రీతిలో దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకునే విధంగా ఈ రాష్ట్రంలో ఉన్న మంత్రివర్గంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు మరికొంతమంది అక్రమంగా సీలింగ్ భూములలో ఏర్పాటుచేసి నడుపుతున్న స్థానికులు కోడై కోస్తున్న పరిస్థితి ఉందన్నారు. కానీ ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు మైనింగ్ అధికారులు ఇక్కడ వచ్చి చూసిన పాపన పోలేదన్నారు. ప్రజల సొమ్ము ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ, 111 జీవో పరిధిలో ఉన్నా కూడ, 111 జీవోలో మైనింగ్ ఎలాంటి అనుమతులు ఉండవన్నారు. క్రషర్ మిషన్లు, రెడీమిక్స్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలంటే దాదాపు 9 అనుమతులు తప్పనిసరి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇలాంటి అనుమతులు లేకుండా ఇంత తతంగం నడుస్తుంటే అధికారులకు కనిపించడం లేదు అన్నారు. 1999 లో సంవత్సరంలో మూతబడ్డ క్రషర్ ప్లాంట్, ఒకసారి ప్లాంట్ మూతపడితే ఆ ప్రాంతమంతా మైనింగ్ డిపార్ట్మెంట్ కే చెందుతుందన్నారు. అనుమతి లేకుండా నడిపిస్తున్న ప్లాంట్ల ద్వారా దాదాపు 200 కోట్ల వరకు అక్రమార్చన జరిగిందన్నారు. ఈ భూములన్నీ అసైన్డ్ భూములు అని దళిత బిడ్డలకు గత ప్రభుత్వాలు వాళ్ళ జీవితాల్లో వెలుగులు రావాలా వాళ్ళ బతుకులు బాగుపడాలంటే వాళ్ళ బతుకులు లో ఇవాళ భుగ్గి పాలు చేసే విధంగా ఇవాళ నుండి భూములు గుంజుకొని అక్రమార్చన జరుపుతున్నారు. ఈ అనుమతి లేని క్రషర్ మిషన్లు రెడీమిక్స్ ప్లాంట్లపై పొల్యూషన్ కాంట్రాక్ట్ బోర్డు, రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు వెంటనే సంయుక్తంగా విచారణ జరపాలని, ఈ ప్లాంట్లను వెంటనే సీజ్ చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి అనుమతి లేకుండా క్రిషన్ మిషన్లో, రెడీమిక్స్ ప్లాంట్లు నిర్వహిస్తున్న ఎంతటి వారినైనా మంత్రి అయినా ఎవరైనా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ రాష్ట్ర సభ్యులు కొలను ప్రదీప్ రెడ్డి, మంచర్ల శ్రీనివాస్,కొనమొల శ్రీనివాస్,జయసింహ,మోహన్ రావు, చెక్కల చంద్రశేఖర్, రాజేందర్, వెంకట్ రెడ్డి, గుంటి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో భద్రతా కవచం: సైబరాబాద్ పోలీసుల ఫుట్ ప్యాట్రోలింగ్

**- సైబరాబాద్ పోలీసుల ప్రత్యేక కార్యాచరణ**

**- ప్రజల వద్దకే పోలీసులు**





**శేరిలింగంపల్లి,మార్చ్ 05 (ప్రజాజ్యోతి)** విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఫుట్ పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేసే దిశగా పోలీసులు వినూత్న కార్యాచరణ చేపట్టారు. కేవలం పెట్రోలింగ్ వాహనాల గస్తీకే పరిమితం కాకుండా, ప్రజల మధ్యకు నేరుగా నడుచుకుంటూ వెళ్తూ మేమున్నం అనే భరోసా కల్పించే విధంగా ఈ కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. ప్యాట్రోల్ కార్లు,బ్లూ కోల్ట్ సిబ్బంది తమ వాహనాలను నిలిపివేసి,నిత్యం ప్రజలతో మమేకమవుతూ జనసంచారం అధికంగా ఉండే ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్‌లు,నివాస కాలనీలు,చిన్న చిన్న వీధుల్లో పోలీసులు కాలినడకన పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ,అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజల్లో భద్రతా భావనను పెంపొందించడం,అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, అనుమానితులను తనిఖీ చేయడమే లక్ష్యంగా ఈ ఫుట్ పెట్రోలింగ్‌ను పోలీసులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. దీనివల్ల రాత్రి వేళల్లో సామాన్య ప్రజల్లో ధైర్యం పెరగడమే కాకుండా, నేరస్థుల్లో భయం కలుగుతోంది. క్షేత్రస్థాయిలో స్థానికులతో నేరుగా సంభాషించడం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేస్తూ, నేర నియంత్రణకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగా ఈ ఫుట్ పెట్రోలింగ్ నిరంతరం కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# కాటేదాన్‌లో భారీ అగ్నిప్రమాదం

- టింబర్ డిపో, ప్లైవుడ్ గోడౌన్‌లో చెలరేగిన మంటలు
- భారీగా ఎగిసిపడ్డ మంటలు, దట్టమైన పొగ
- ఆందోళనకు గురైన స్థానికులు
- 4 ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
- భారీగా ఆస్తి నష్టం, తప్పిన పెను ప్రమాదం





**రాజేంద్రనగర్, మార్చి 05 (ప్రజా జ్యోతి)** తెల్లవారుజామున ఒక్కసారిగా ప్లైవుడ్ గోడౌన్ లో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైన ఘటన మైలార్దేవుపల్లి కాటేదాన్ పారిశ్రామిక వాడలో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి కాటేదాన్ పారిశ్రామికవాడలో సుమిత్ టింబర్ డిపో తో పాటు దానికి ఆనుకుని ఉన్న బీడీ ప్లైవుడ్ గోడౌన్లో లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో భారీ నష్టం జరిగింది. టింబర్ డిపోలో నిల్వ ఉంచిన భారీ కలప దుంగలు, కట్టెలకు మంటలు అంటుకోవడంతో అవి క్షణాల్లో గోడౌన్ అంతటా వ్యాపించాయి. దీంతో ఆ పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దట్టమైన పొగ కమ్ముకోవడంతో ఆ ప్రాంతంలో కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది 4 ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు పక్కనే ఉన్న ఇతర పరిశ్రమలకు వ్యాపించ కుండా సిబ్బంది గంటల పాటు శ్రమించి అదుపులోకి తీసుకొచ్చారు. అదృష్టవశాత్తు ప్రమ ప్రమాద సమయంలో అక్కడెవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జర గలేదు. గోడౌన్లోని విలువైన ప్లైవుడ్, కలప పూర్తిగా కాలి బూడిదయ్యాయి. దీంతో సుమారు కోటి వరకు ఆస్తి నష్టం జరిగి ఉండొచ్చని యజమానులు, అధికా రులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పదవి కాదు.. ప్రజా సేవే లక్ష్యం

## - ఓడినా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న శ్రీనివాస్ రెడ్డి

**చేవెళ్ల మార్చి 05 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని ఎంకేపల్లి గ్రామంలో ప్రజాసేవకు నిదర్శనంగా నిలిచిన ఘటన ఇది. గ్రామానికి చెందిన సిరిసాని శ్రీనివాస్ రెడ్డి గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో గ్రామ ప్రజలకు ఒక మాట ఇచ్చారు. "ఎన్నికల్లో గెలిస్తే గ్రామంలో పొలాలకు రహదారి వేయిస్తాను" అని హామీ ఇచ్చారు. అయితే ఎన్నికల ఫలితాల్లో ఆయనకు విజయం దక్కలేదు. అయినప్పటికీ ఇచ్చిన మాటను మరవకుండా ప్రజల పట్ల తన నిబద్ధతను చాటుకుంటూ గ్రామంలో మట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. పదవి లేకపోయినా ప్రజల కోసం ముందుకు వచ్చి అభివృద్ధి పనులు చేపట్టడం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంటోంది. "పదవులు ముఖ్యం కాదు... ప్రజాసేవే ముఖ్యమని" తన చర్యలతో నిరూపిస్తున్నారు శ్రీనివాస్ రెడ్డి. రాజకీయాల్లో పదవులు తాత్కాలికం కావచ్చు కానీ ప్రజలకు చేసిన సేవ మాత్రం శాశ్వతమనే సందేశాన్ని ఇస్తున్నారు. పదవి ఉన్నా



లేకపోయినా ఈ జీవితం ప్రజాసేవకే అంకితం అన్న నమ్మకంతో గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఆయనకు స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు. గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# నక్కలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం మంజూరు పత్రాల పంపిణీ



## - ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్

**మొయినాబాద్, మార్చ్ 05 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య, ఉప సర్పంచ్ గౌండ్ల నిరంజన్ గౌడ్ చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు సొంత ఇల్లు కలను నిజం చేయడం లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ప్రాధాన్యతనిస్తూ పేదల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. గ్రామంలో ఇంకా అ–ర్హత కలిగిన పలువురు పేద కుటుంబాలు ఉన్నాయని, వారిని కూడా ఈ పథకం ద్వారా లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సర్పంచ్ మంగళారం యాదయ్య, ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోడం పట్ల గోపాల్ రెడ్డి, మంగళారం బుచ్చయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు గౌరీ రవి, నాయకులు భాను గౌడ్, గౌరీ శ్రీకాంత్, ఎండి ఆషం తదితరులు పాల్గొన్నారు. అలాగే లబ్ధిదారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న గృహ సదుపాయం త్వరలోనే కార్యరూపం దాల్చనుందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గ్రామంలో మరిన్ని కుటుంబాలకు నివాస సౌకర్యం కలగాలని వారు ఆకాంక్షించారు,

# రాజ్యసభ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, మార్చి 05 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ప్రభుత్వ ప్రధాన సలహాదారు (ముఖ్యమంత్రి వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన నేడు అసెంబ్లీలో రాజ్యసభ నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు .నామినేషన్ అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం వేం నరేందర్ రెడ్డి గారు చేసిన సేవలు ఎంతో గొప్పవని తెలిపారు. 2018, 2023 ఎన్నికల సమయంలో స్వయంగా పోటీ చేయకుండా పార్టీ విజయానికి త్యాగం చేసి పనిచేసిన కృషిని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు చేసిందని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ సలహాదారుగా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వేం నరేందర్ రెడ్డి గారిని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి, గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గార్లకు ఎమ్మెల్యే శ్రీగణేష్ ధన్యవాదాలు తెలిపారు.

# ఆలయాల అభివృద్ధికి వైభవ్ రెడ్డి విరాళం



**చేవెళ్ల మార్చి 05 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని నాంచెరి గ్రామంలో ఉన్న మల్లన్న, బీరప్ప ఆలయాల అభివృద్ధి కోసం డాక్టర్ వైభవ్ రెడ్డి రూ. 50 వేల విరాళాన్ని గ్రామ సర్పంచ్ అశోక్‌కు అందజేశారు. అలాగే కొత్తపల్లి గ్రామంలోని ఈదమ్మ ఆలయ నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాల కోసం మరో రూ. 50 వేల విరాళాన్ని బీజేపీ నాయకుడు ప్రకాశ్ గౌడ్‌కు అందించి తన సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వైభవ్ రెడ్డి మాట్లాడుతూ.. ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు డాక్టర్ వైభవ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి ఆయన అందించిన సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, కౌన్సిలర్ పెద్దోళ్ల ప్రభాకర్, శేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సాయి గౌడ్, గణేష్, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కళ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం

## - ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మణికంఠ గౌడ్



**మేడ్చల్, మార్చి 5 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ తోనే పేదల జీవితాల్లో వెలుగు వస్తుందని మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నేత రామన్నగారి మణికంఠ గౌడ్ పేర్కొన్నారు. మేడ్చల్ సర్కిల్ పరిధి కింది బస్తి పరిధిలోని కామన్ కంత లో సురోళ్ల ప్రశాంతి కొత్తగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నేత రామన్నగారి మణికంఠ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మణికంఠ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం పేదల కోసం ఆలోచించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదల జీవితాల్లో వెలుగు నింపాలన సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. ఇది పేదలకు వరమని , ఇదేవిధంగా ఎన్నికల సమయంలో పేదల కోసం ఇచ్చిన హామీలను దాదాపు పూర్తి చేసిందని ముఖ్యంగా ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పేద ప్రజలు ఆనందంగా ఉండాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వజ్రేశ్ యాదవ్, సుధీర్ రెడ్డి, హరివర్ధన్ రెడ్డి తాను అడగగానే 60 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని మణికంఠ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మోనార్క్, సాయి, నవీన్,సాయిరాం, వినోద్, దను తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ఆధ్వర్యంలో రాయల్ ఎన్‌క్లేవ్‌లో సీసీ రోడ్ పనులకు శ్రీకారం



**ఆల్వాల్ మార్చ్ 5 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ రాయల్ ఎన్‌క్లేవ్ రోడ్ నం. 08లో సీసీ రోడ్ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ గురువారం ఘనంగా ప్రారంభించారు. స్థానిక ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన నాయకత్వంలో రూ. 12. 8 లక్షల మంజూరు నిధులతో ఈ సీసీ రోడ్ పనులు చేపట్టబడుతున్నాయి. ఈ పనులు పూర్తయిన తరువాత కాలనీవాసులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుతుందని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా రాజ్ జితేందర్ నాథ్ పేరు ప్రఖ్యాతులు పొందారని స్థానికులు ప్రశంసించారు. కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు వినయ్ కృష్ణ, సాయినాథ్, శేఖర్, ప్రశాంత్, కామేశ్వర్, సునీల్ శర్మ, కృష్ణారెడ్డి, రఘు, షరీఫ్ పాషా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు సంపత్ యాదవ్, సందీప్ రెడ్డి, దేవా, శ్రీశైలం యాదవ్, అశోక్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీ అభివృద్ధి కోసం రాజ్ జితేందర్ నాథ్ చేస్తున్న సేవలు కొనసాగాలని స్థానికులు ఆకాంక్షించారు.

## యువత భవిష్యత్తుకు మార్గదర్శి 'కెరీర్ హ్యాండ్ బుక్' పుస్తకావిష్కరణ

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ మార్చ్5 (ప్రజా జ్యోతి)** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్‌గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గారిని అలియాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, లాల్ గడి మలక్పేట్ మరియు అలియాబాద్ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రాఘవరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన "కెరీర్ హ్యాండ్ బుక్" పుస్తకాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. యువతకు విద్యా, ఉపాధి అవకాశాలపై మార్గనిర్దేశం చేసే ఈ పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు సరైన దిశలో ముందుకు సాగేందుకు ఇలాంటి పుస్తకాలు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ గురక కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు చీదు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బండి లక్ష్మీరాంరెడ్డి, శ్రీకర్ రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, వినయ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,మురళి చారి, నగేష్ గౌడ్ తదితరులు, అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల మార్చి 05(ప్రజా జ్యోతి):**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణాలు, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్యా, వైద్య సదుపాయాల విస్తరణ వంటి



అంశాలపై సీఎంతో చర్చించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# 14వ వార్డ్ క్వార్టర్స్‌లో విద్యుత్ సమస్యకు త్వరలో పరిష్కారం

### ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆదేశాలతో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



**మొయినాబాద్, మార్చ్ 05 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు క్వార్టర్స్ ప్రాంతంలో నెలకొన్న విద్యుత్ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుంది. స్థానిక కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ ఈ సమస్యపై స్పందిస్తూ సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించడంతో అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (డీఈ) రమేష్ చంద్ర సమస్యపై స్పందించారు. ప్రాంతంలో విద్యుత్ లోపాన్ని దృష్టిలో ఉంచుకుని 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వారం రోజులలోగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి తీసుకువస్తామని డీఈ తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ మాట్లాడుతూ, 14వ వార్డులో విద్యుత్ సమస్య వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను ఎమ్మెల్యే కాలె యాదయ్య దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఎప్పుడూ ముందుండి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే సమస్యను వెంటనే పరిష్కరించేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ డీఈ రమేష్ చంద్రకు కూడా కౌన్సిలర్ ధన్యవాదాలు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పూర్తయిన తర్వాత ప్రాంతంలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ వెలుగని అశోక్ గౌడ్ మరియు స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తుండటంపై వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# పెద్దమంగళారం 18వ వార్డులో అండర్ డ్రైనేజ్ పనుల పరిశీలన

### - మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ సోనియా దర్శన్
### - 18 వార్డ్ కౌన్సిలర్ అరుణ రామకృష్ణ గౌడ్



**మొయినాబాద్, మార్చ్ 05 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారం 18వ వార్డులో జరుగుతున్న అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ సోనియా దర్శన్, స్థానిక వార్డ్ కౌన్సిలర్ అరుణ రామకృష్ణ గౌడ్ గురువారం పరిశీలించారు. వారితో పాటు పార్టీ సీనియర్ నాయకులు కూడా పాల్గొని పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి కార్మికులతో మాట్లాడి పనుల నాణ్యత, వేగంపై ఆరా తీశారు. డ్రైనేజ్ సమస్యల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ సోనియా దర్శన్ మాట్లాడుతూ, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు శుభ్రమైన పరిసరాలు, మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించడమే లక్ష్యంగా అండర్ డ్రైనేజ్ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. వార్డ్ కౌన్సిలర్ అరుణ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, 18వ వార్డులో చాలా కాలంగా ఉన్న డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పనులు పూర్తి అయిన తర్వాత ప్రజలకు ఇబ్బందులు తగ్గి పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు,

# మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ఆధ్వర్యంలో రాయల్ ఎన్‌క్లేవ్‌లో సీసీ రోడ్ పనులకు శ్రీకారం

**ఆల్వాల్ మార్చ్ 5 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ రాయల్ ఎన్‌క్లేవ్ రోడ్ నం. 08లో సీసీ రోడ్ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ గురువారం ఘనంగా ప్రారంభించారు. స్థానిక ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన నాయకత్వంలో రూ. 12. 8 లక్షల మంజూరు నిధులతో ఈ సీసీ రోడ్ పనులు చేపట్టబడుతున్నాయి. ఈ పనులు పూర్తయిన తరువాత కాలనీవాసులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుతుందని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా రాజ్ జితేందర్ నాథ్ పేరు ప్రఖ్యాతులు పొందారని స్థానికులు ప్రశంసించారు. కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు వినయ్ కృష్ణ, సాయినాథ్, శేఖర్, ప్రశాంత్, కామేశ్వర్, సునీల్ శర్మ, కృష్ణారెడ్డి, రఘు, షరీఫ్ పాషా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు సంపత్ యాదవ్, సందీప్ రెడ్డి, దేవా, శ్రీశైలం యాదవ్, అశోక్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీ అభివృద్ధి కోసం రాజ్ జితేందర్ నాథ్ చేస్తున్న సేవలు కొనసాగాలని స్థానికులు ఆకాంక్షించారు.

# ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణపై సమావేశం

### -మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్




**మొయినాబాద్, మార్చ్ 05 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యచరణ పై శుక్రవారం సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశం ఉదయం 10 గంటలకు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్ నగర్‌లో ఉన్న మున్సిపల్ కార్యాలయంలో జరగనుంది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్ ప్రజాపాలన కార్యక్రమాల అమలు, అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్షించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్‌తో పాటు మున్సిపాలిటీ పరిధిలోని వార్డు కౌన్సిలర్లు తప్పనిసరిగా హాజరుకావాలని కమిషనర్ ఆహ్వానించారు. రాష్ట్రప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందిస్తున్న మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచనలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత సమర్థంగా అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో నిర్వహించనున్న సమావేశానికి సంబంధిత ప్రజాప్రతినిధులు అందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్ కోరారు.

# జిహెచ్ఎంసి అధికారులకు టాక్స్ పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

- మంఖల్ 67వ డివిజన్ జిహెచ్ఎంసి కార్యాలయంలో అస్తవ్యస్తంగా పరిపాలన
- జిహెచ్ఎంసి అధికారులు ముక్కుపిండి పన్ను వసూలు చేస్తున్నారు
- తుక్కుగూడ జిహెచ్ఎంసి కార్యాలయంలో ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడే లేడా...
- కృష్ణ వాటర్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు రాదో తెలియదు
- మంఖల్ 67వ డివిజన్ లో ప్రజా పరిపాలన గాలి కొదలిసిన జిహెచ్ఎంసి అధికారులు
- జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏం అడిగినా మాకు ఏమీ తెలియదు అంటున్న అధికారులు
- ప్రజా సమస్యలు పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున 67వ డివిజన్ నుంచి ఉద్యమిస్తాం
- రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మణికొండ నర్సింగ్ రాజ్



**మహేశ్వరం మార్చ్ 05, (ప్రజా జ్యోతి)** జిహెచ్ఎంసి అధికారులకు టాక్స్ పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మణికొండ నర్సింగ్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుక్కుగూడ మున్సిపాలిటీగా ఉన్నప్పుడు ఉన్న ఇంటి పన్ను జిహెచ్ఎంసిగా మారిన పన్ను మాత్రం పాత పద్ధతిలోనే వసూలు చేస్తున్నారు. మిగతా రూల్స్ అన్ని జిహెచ్ఎంసి రూల్స్ పాటిస్తున్నారు. గతంలో మున్సిపల్ గా ఉన్నప్పుడు ప్రజా పరిపాలన బాగుండేదని ప్రజా సమస్యలు ఉన్నప్పుడు మున్సిపల్ అధికారులను అడిగి సమస్యలు పరిష్కారానికి కృషి చేసేదని కానీ మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి గా మారినప్పటి నుండి ప్రజా సమస్యలు కాలికి వదిలేసి జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవడంలేదని తుక్కుగూడ ప్రజల వద్ద నుండి ఇంటి పన్నులు భారీగా వసూలు చేస్తున్నారని జిహెచ్ఎంసి మారిన తర్వాత ఇంటి పనులు తగ్గాల కదా అని అడిగితే జిహెచ్ఎంసి అధికారులు మాకు తెలియదు అంటూ సమాధానం ఇస్తున్నారు. ప్రజా సమస్యల కోసం మంఖల్ 67వ డివిజన్ జిహెచ్ఎంసి కార్యాలయ వద్దకు వెళితే అక్కడ ఎవరు ఉండడం లేదని ప్రజలు తమ సమస్యల కోసం ఎక్కడికి వెళ్లాలో అర్థం కావడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. ఇక తాగడానికి కృష్ణ వాటర్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు రాదో తెలియకుండా పోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులకు ఇంటి పన్ను వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ ప్రజా పరిపాలన ప్రజల సమస్యల మీద లేదని ఆయన అన్నారు. మంఖల్ 67వ డివిజన్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార కోసం ఫిర్యాదుల రిజిస్టర్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారని ఆయన అన్నారు. మంఖల్ 67వ డివిజన్ లో ప్రజా సమస్యల పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలో పూర్తిగా పరిపాలన స్తంభించిందని అసలు ఎలాంటి సమస్యలు ఉన్నా పట్టించుకోవడంలేదని అధికారులు ఏది ఈయన మాకు తెలియదని సమాధానం ఇస్తున్నారని అసలు ఏం జరుగుతుంది అర్థం కావడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తుక్కుగూడ మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి గా మారిన తర్వాత సమస్యలకు నిలయంగా మారిందని ఆయన అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మణికొండ నర్సింగ్ రాజ్ హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం

**-చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్**



**చేవెళ్ల మార్చి 05 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ పేదల ఇళ్ల కలను నెరవేర్చుతున్నారని అన్నారు. పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, సేవాలాల్ అధ్యక్షుడు నసీరోద్దీన్, మాజీ ఎంపీటీసీ అజాజ్, కౌన్సిలర్ సమీ, డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, శశికిరణ్, తౌఫీక్, శివ, అంతప్పగూడ పెంటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకుడు సంజయ్, సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్తీ సమస్యల పరిష్కారానికి ముందుకొచ్చిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్




**బోయిన్ పల్లి, మార్చి 05 (ప్రజా జ్యోతి):** అస్మత్‌పేట్ 264వ డివిజన్ పరిధిలోని లైన్స్ టౌన్ కాలనీ, శ్రీహరి హై స్కూల్ లైన్ ప్రాంతంలో బస్తీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంతంలో డ్రైనేజ్ ఓవర్‌ఫ్లో, స్ట్రీట్ లైట్స్ పనిచేయకపోవడం, ఎలక్ట్రికల్ పోల్స్ సమస్యలు, సీసీ కెమెరాల అవసరం వంటి పలు సమస్యలను స్థానికులు వివరించారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఎలక్ట్రికల్ సూపర్వైజర్ కృష్ణ కు సమాచారం అందించి చర్యలు చేపట్టించారు. తన సొంత నిధులతో కొత్త స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించగా, డ్రైనేజ్ లైన్లను కూడా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న మిగతా సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించినందుకు బస్తీ ప్రజలు మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక...

**-పరిగి పురపాలక సంఘంలో 99 రోజుల కార్యాచరణ ప్రారంభం**



**పరిగి, మార్చి 05 (ప్రజాజ్యోతి):** పరిగి పురపాలక సంఘం పరిధిలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు పురపాలక సంఘం చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అలాగే మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య సంయుక్తంగా ఆదేశాలు జారీ చేశారు. మార్చి 6 నుండి జూన్ 12, 2026 వరకు అమలు చేయనున్న ఈ 99 రోజుల ప్రణాళికలో తొలి దశగా మార్చి 6 నుండి మార్చి 15 వరకు మొదటి పది రోజులు "పరిశుభ్రత తోపాటు ఫైళ్ల క్లియరెన్స్" కార్యక్రమాన్ని ర్వహించనున్నారు. పరిగి పురపాలక సంఘం పరిధిలోని 18 వార్డులలో మున్సిపల్ సిబ్బంది అందరూ వారికి కేటాయించిన వార్డుల వారీగా ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విధులు నిర్వహించనున్నారు. పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ప్రజల ఫిర్యాదుల స్వీకరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పడంతో పాటు పరిపాలనలో పారదర్శకత, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యమని చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ తెలిపారు. ప్రజలు కూడా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య కోరారు.


# వికారాబాద్‌లో కొత్త కలెక్టర్ మర్యాదపూర్వక భేటీ



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 05(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దీపక్ తివారి గురువారం జిల్లా జడ్జి చంద్ర కిషోర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన, న్యాయ వ్యవస్థ మధ్య సమన్వయం మరింత బలపడేలా కలిసి పనిచేయాలని ఇద్దరూ అభిప్రాయపడ్డారు. జిల్లా అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పరస్పర సహకారం అవసరమని వారు పేర్కొన్నారు. ఈ భేటీ సౌహార్ద వాతావరణంలో జరిగింది.

# వికారాబాద్ జిల్లాలో అంగన్వాడి సెంటర్లకు సదుపాయాలు ఏర్పాటు

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి5(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా ఎన్నపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్లలో స్విచ్ బోర్డులు, లైట్లు, నీటి నల్లాలు లేని పరిస్థితిని గమనించిన కలెక్టర్ వెంటనే జిల్లా పంచాయతీ రాజ్ అధికారిని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇ.ఇ. ఉమేష్ కుమార్ అంగన్వాడి సెంటర్–1 తో పాటు సెంటర్–2లను పరిశీలించారు. అనంతరం అక్కడ అవసరమైన స్విచ్ బోర్డులు, లైట్లు, నీటి నల్లాలను ఏర్పాటు చేయించారు. ఈ పనులు పూర్తైన తర్వాత ముందు తరువాత తీసిన ఫోటోలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించినట్లు జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఉమేష్ కుమార్ తెలిపారు. అంగన్వాడి సెంటర్లలో మౌలిక వసతులు మెరుగుపడటంతో చిన్నారులు సిబ్బందికి సౌకర్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు..





## ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

**పట్టించుకొని అధికారులు**

**కొందరు అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం**

**మీ పంట కోసం మాకెందుకు అని చెప్తున్నారు**

**మండల ఏఈ, లైన్ మెన్ పనితీరు సరిగా లేదు**







**కోటపల్లి మార్చి 05(ప్రజా జ్యోతి):**కోటపల్లి మండల పరిధిలోని బుగ్గాపూర్ గ్రామానికి చెందిన పశుల రమేష్ తండ్రి పేరు భీమయ్యా తను సాగు చేసే పొలంలో విద్యుత్ స్తంభం ఒకవైపు వంగి వైర్లూ మనిషికి తగిలేలా ఉన్నాయి అలా ఉండడంతో గత రెండు సంవత్సరాలుగా ఏమి చెయ్యాలో తోచక పొలంలో పంట వేసుకోడానికి కూడా ఎటు తేల్చుకోలేని పరిస్థితి నెలకొని ఉంది ఈ విషయం విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా కనీసం మా పొలం వైపు చూడడం కూడా లేరు ఎందుకంటే నేను సామాన్య రైతునుగా అందుకే మా బాధను ఎవ్వరు పట్టించుకోవడం లేరు అదే ఒక రాజకీయ నాయకునిదో లేదా ఏదైనా అధికారులకు సంబంధించిన పొలమో ఐతే ఇదివరకే ఆ సమస్య తీరిపోయేదీ మేము అంత తెల్ల బట్టలు వేసుకునే వాళ్ళము కాదు అలా అని మాకు ఏ అధిక బలము లేకపోయే ఇక మా సమస్య ఎలా తీరును లైన్ మ్యాన్ నరేష్ పనితీరు మరి గోరంగా ఉంది సార్ మా పొలంలో విద్యుత్ వైర్ల వల్ల కూలి పనులకు ఎవ్వరు రాక అలా అని ట్రాక్టర్ ల ద్వారైనైనా పని చేసుకుందామంటే ట్రాక్టర్ కు వై తగులుతాయి మేము రాము అని వెనుకడుగు వేస్తున్నారు అని చెప్పగా ఆయన ఎవరికి ఏమయితే నాకేంటి అని సమాధానం ఇస్తున్నారు, లైన్ మెన్ నరేష్ పై అధికారి ఏఈ ల పనితీరు కోటపల్లి మండల పరిధిలో గోరంగా ఉంది రైతుల సమస్యలు తీర్చలేని అధికారులు ఉంటే ఏంది లేకుంటే ఏంది ఆ వైర్లను రైతు శరీరానికి తగిలి ప్రాణం పోయాక వచ్చి మరమ్మతులు చెస్తారా కోటపల్లి మండల విద్యుత్ అధికారుల తీరు మండల పరిధిలో ఎక్కడ కూడా సరిగా లేదు కావున పై అధికారులు అనగా విద్యుత్ శాఖలో జిల్లాస్థాయి అధికారి అదేవిధంగా కలెక్టర్ కోటపల్లి మండలంపై కొంత దృష్టి సారించి నా లాంటి సామాన్యుల కష్టాలను తీర్చాలని కోరుతున్నట్లు రైతు ఆవేదనను తెలియజేశారు.

## మాదకద్రవ్యాల వాడకంతో పలు అనర్థాలు

**-ప్రజలకు అవగాహన సదస్సు**

**తాండూరు మార్చ్ 5ప్రజా జ్యోతి:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశానుసారం నేటి ఉదయం స్థానిక ప్రజలకు మారకద్రవ్యాల వ్యతిరేక విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని ఇందీరా చౌక్ వద్ద ప్రారంభించే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల ప్రభుత్వా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరుగుతుందని చెప్పారు . కావున ఇట్టి కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని కోరారు

# ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తా

**-స్థానిక వనరులు దోచుకెళ్తున్నారు**

**-బిజ్వార్ గ్రామ సర్పంచ్ అనసూయ**





**తాండూరు మార్చ్ 5 ప్రజా జ్యోతి :-** గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం అనే దానికి నిదర్శనమే స్థానిక వనరులను కాపాడుతానని తాండూర్ మండలం బిజ్వర్ గ్రామ సర్పంచ్ అనసూయ గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా గ్రామ పరిధిలోని కాగ్నా నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. తాండూరు మండల పరిధిలోకి వచ్చే ఈ గ్రామ పంచాయతీ గ్రామ శివారులోని కాగ్న నది పరివాహక ప్రాంతంలోకి పెద్దేముల్ మండలం రుక్మాపూర్ తో పాటు ఇతర ప్రాంతాల నుండి అక్రమంగా చొరబడి నదిలో నుండి విలువైన ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని చెప్పారు. దీనికి అడ్డుకట్ట వేయడం కోసం తన సొంత ప్రణాళికతో నదిలోనికి ట్రాక్టర్లు ఇతర వాహనాలు వెళ్లకుండా జేసిబి సహాయంతో 15 మీటర్ల దూరం మేరకు మీటర్ లోతైన కాలువ తీయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ నియమా నిబంధనలకు లోబడి ఇసుక తరలిస్తే ఓవైపు ప్రభుత్వానికి మరోవైపు గ్రామపంచాయతీకి కూడా ఆదాయం వస్తుందని చెప్పారు. ఇవేవీ పట్టించుకోని అక్రమార్కులు ఇష్టానుసారంగా నదిలోనికి చొరబడి వివిధ వాహనాలలో అక్రమంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని చెప్పారు. అదేవిధంగా రానున్న వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటి పోతే కనీసం ప్రజలకు తాగడానికి కూడ మంచి నీళ్లు దొరకని పరిస్థితి ఉంటుందని చెప్పారు. ఎవరెన్ని ఎత్తుగడలు వేసినా మా పంచాయతీ పరిధిలోని వనరులను కాపాడేందుకు ఎలాంటి ప్రణాళిక కైనా చేయడం కోసం వెనకాడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దోచుకున్నోడిది దోచుకున్నంత అనే విధంగా లోలోపల ఒప్పందాలు చేసుకోవడానికి మీరు ఎవరని ప్రశ్నించారు. ప్రజలచే ఎన్నుకోబడిన తాను గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడానికి కూడా వెనకాడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పోలీసులు, రెవెన్యూ, మైన్స్ విభాగాలకు చెందిన అధికారులు కాగ్న నదిలో నుండి అక్రమంగ ఇసుక తరలించకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# అధ్వానంగా ఎస్సీ కాలనీ అంతర్గత రోడ్లు


**-అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ**

**ఏండ్లు గడిచిన అభివృద్ధికి నోచుకోని దళిత వాడ**

**-మురుగునీటి కాలువలో మిషన్ భగీరథ కుళాయి!**

**-పందులకు స్థావరాలుగా డ్రైనేజీ కాలువలు**

**-రాత్రి వేళ దోమల బెడద**





**తాండూరు మార్చ్ 5 ప్రజా జ్యోతి :-** పాలకులు ఎంతమంది మారినా కూడా ఎస్సీ కాలనీలోని రోడ్లు మురుగునీటి కాలువలను అభివృద్ధి చేయలేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే తాండూరు మండలం అల్లాపూర్ గ్రామపంచా యతీలోని 7,8 వ వార్డులోకి వచ్చే ఈ ప్రాంతంలో ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందికరంగా అంతర్గత రోడ్లు మారాయని అన్నారు. రెండు దశాబ్దాల క్రితం వేసిన సిసి రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారిపోయిందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తపరిచారు. ప్రభుత్వాలు దళిత వాడల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పే మాటలు వినడానికి మాత్రమే బాగుంటాయని చెప్పారు. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే ఈ అంతర్గత రోడ్డు ఇలా ఉండడం మూలంగా నడవడానికి కూడా ఇబ్బందికరంగా మారిందన్నారు. అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో సిమెంటుతో కాలువ కట్టడాలు ఏర్పాటు చేసుకున్నామని స్థానికులు చెప్పారు. అదేవిధంగా ఎస్సీ వాడకు చెందిన స్మశాన వాటికకు వెళ్లడం కోసం నడవడానికి కూడా రాని విధంగా మురుగునీటి కాలువ అధ్వానంగా మారిపోయిందని చెప్పారు. పాలకులు ఎంతమంది మారిన కూడా ఎస్సీ కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడని దుర్భర పరిస్థితి నీ చూసామని చెప్పారు. ఇప్పటికైనా స్థానిక సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకొని మా కాలనీని అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాత్రి వేళలో మురుగునీటి కాలువల లో పెరిగిపోయిన దోమలతో ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు . అదేవిధంగా పందులు స్థావరాలుగా ఏర్పరచుకోవడంతో పందుల వలన అనేక జబ్బులు వస్తాయని వైద్యులు సైతం ఎన్నోసార్లు చెప్పారని గుర్తు చేశారు. పందులకు వాలిన దోమల కాటుతో మెదడువాపు వ్యాధి వస్తుందని వైద్యులు పలుమార్లు చెప్పారని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎస్సీ కాలనీ అభివృద్ధి కోసం స్థానిక పాలకులు ప్రణాళిక చేయాలని కోరారు.

# ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో అభివృద్ధి:

**కొడంగల్ మార్చ్ 5 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మండలము లక్ష్మీ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బెన్నూరు లక్ష్మమ్మ శివప్ప సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం లక్ష్మీ పల్లి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని పెన్నూరు లక్ష్మమ్మ శివప్ప తెలుపుతూ కొడంగల్ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎన్ మూల తిరుపతిరెడ్డి , మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తాల సహకారంతో తమ గ్రామం లక్ష్మీ పల్లి లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తమ గ్రామ అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తాలకు ధన్యవాదాలు తెలుపుతూ లక్ష్మీ పల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగిందని వారు తెలిపారు . కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు , కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

